క్లుప్తంగా

విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా నాగేశులు




సి. నాగేశులు, ఏ. బలరాముడు

సత్యవేడు: ఏపీ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడిగా సి.నాగేశులు, ప్రధాన కార్యదర్శిగా ఏ.బలరాములు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ భవనంలో సోమవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ట్రెజరర్‌గా ఎం.మునేంద్రుడు, సభ్యులుగా పి.బాలసుబ్రమణ్యం రాజు, కే.వరలక్ష్మి, ఎం.లలితమ్మ, వి.చంద్రశేఖర్, సి.మునిరత్నం, వి.వెంకటసుబ్బయ్య, పి.రవిబాబు, పి.ఈశ్వరయ్య, పి.రామసుబ్బయ్య ఎన్నికయ్యారు.

ఉపాధిలో సామాజిక తనిఖీ ప్రారంభం

నాగలాపురం: ఉపాధి హామీలో 2022–23 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై సోమవారం నుంచి తనిఖీలు చేస్తున్నట్టు ఎంపీడీవో పీఎంకె బాబు పేర్కొన్నారు. అన్ని శాఖలకు సంబంధించి జరిగిన 1035 పనులకు రూ.8.71 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. తనిఖీ బృందం ఆయా పనులను పరిశీలించి వివరాలను నమోదు చేస్తుందని వివరించారు.

ట్యాబ్‌లతో సాంకేతిక విద్య



ట్యాబ్‌లతో విద్యార్థులు

బుచ్చినాయుడుకండ్రిగ: మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక విద్యను బోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తోందని పల్లమాల జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గాయిత్రి తెలిపారు. ఆమె సోమవారం విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని ఆకాంక్షించారు.

అయోధ్య అక్షింతల అందజేత



ఏర్పేడు: మండలంలోని ఎండీపుత్తూరులో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో సోమవారం అయోధ్య అక్షింతలు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గౌరి, సుధాకర్‌రెడ్డి, జ్ఞానశేఖర్‌రెడ్డి, సుబ్రమణ్యం ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి గాయాలు

ఏర్పేడు: మండలంలోని ఇసుకతాగేలి బీసీ కాలనీ వద్ద సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. ఏర్పేడు సీఐ శ్రీహరి కథనం మేరకు.. తిరుపతికి చెందిన సుధాకర్(34) ద్విచక్ర వాహనంలో శ్రీకాళహస్తికి బయలుదేరాడు. ఇసుకతాగేలి బీసీ కాలనీ వద్ద ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు. గాయపడిన అతన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుడికి ప్రశంసా పత్రం



బాలసుబ్రమణ్యం

శ్రీకాళహస్తి: మహతీ సాహితీ కవి సంగమ సంస్థ నిర్వహించిన అయోధ్య రామునికి అనంత కవితార్చన కవితల సంకలనంలో శ్రీకాళహస్తికి చెందిన కవి, ఉపాధ్యాయుడు కయ్యూరు బాలసుబ్రమణ్యం ఎంపికై ప్రశంసా పత్రం అందుకున్నారు. తాను రాసిన కవిత సంకలనంలో ప్రచురితం కావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశాడు.

పోలింగ్ బూత్ భవనాల మార్పుపై సమావేశం

వరదయ్యపాళెం: మండలంలోని కదూరు, అరుదూరు గ్రామాల్లో పోలింగ్ బూత్ భవనాల మార్పుపై సోమవారం తహసీల్దార్ గౌరీశంకరరావు అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ గతంలో కదూరు, అరుదూరు ప్రాథమిక పాఠశాలల భవనాలను కూల్చివేసి నూతన భవనాల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. దీంతో కదూరులో గ్రామ సచివాలయ భవనం, అరుదూరులో అంగన్‌వాడీ కేంద్రంలో పోలింగ్ బూత్‌ల ను ఏర్పాటుచేయాలని కలెక్టర్‌కు నివేదించామన్నారు. ఈ విషయమై రాజకీయ పార్టీల అభిప్రాయాలను సేకరిస్తున్నట్టు చెప్పారు. కలెక్టర్ నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఆ భవనాలను పోలింగ్ కేంద్రాలకు వినియోగిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటరమణ, బీజేపీ నాయకులు సిద్ధలయ్య, పురుషోత్తమ్, టీడీపీ నాయకుడు నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామయ్యకు నీరాజనం




శ్రీకాళహస్తి: ప్రత్యేక అలంకారంలో సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తులు, అంజిమేడులో గ్రామస్తులతో బియ్యపు పవిత్రారెడ్డి



శ్రీకాళహస్తి: రాములవారి ఊరేగింపులో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తదితరులు

శ్రీకాళహస్తి: అయోధ్య శ్రీరాముని అనుగ్రహం అందరిపైనా ఉండాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. అయోధ్యలో సోమవారం శ్రీరాముని విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని నెహ్రూవీధిలోని శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ రామాలయంలో సీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు చేశారు. సీతారామలక్ష్మణులను హనుమంత వాహనంపై అధిష్టించి ఊరేగించారు. మహిళల కోలాటాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఆయన కుమార్తె పవిత్రారెడ్డి భక్తులకు అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 500 ఏళ్ల తరువాత అయోధ్యలో మళ్లీ శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట జరగడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆయన శ్రీరామ చిత్ర పటం ఉన్న వాహనాన్ని నడిపారు. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో కేఎస్ రామారావు, పాలక మండలి సభ్యులు జయశ్యామ్‌రాయల్, సునీత, రమాప్రభ, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానితులు జులుగంటి సుబ్బారావు, చింతామణిపాండు, శ్రీదేవి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప, నాయకులు కండ్రిగ ఉమ, పూల కృష్ణమూర్తి, అంజూరు బాలసుబ్రహ్మణ్యం, ఉప్పు కృష్ణయ్య, స్వర్ణమూర్తి, పగడాల రాజు పాల్గొన్నారు.

హిందూ సంప్రదాయాన్ని మరువకూడదు

హిందూ సంప్రదాయాలను మరువకూడదని ఎంజీఎం విద్యా సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ తెలిపారు. పాఠశాలలో సోమవారం అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా పూజలు చేశారు. విద్యార్థులు శ్రీరాముడు, సీత, లక్ష్మణ వేషధారణలో అలరించారు. గుడ్లూరు చెంచురామానాయుడు, హెచ్‌ఎం మునిరత్నంనాయుడు పాల్గొన్నారు.

శ్రీసిటీ ఆలయంలో..

సత్యవేడు: అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో సోమవారం శ్రీసిటీలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆయలంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామ నామ జపం, హనుమాన్ చాలిసా పారాయణం వేడుకగా నిర్వహించారు. శ్రీరామ రక్ష హోమం చేపట్టి అయోధ్య ఆలయంలో విగ్రహ ప్రాణ ప్రతిష్ట సమయానికి పూర్ణాహుతి పూర్తి చేశారు. చిన్మయ, అకార్డ్ స్కూళ్లు, ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొన్నారు. దేశం మొత్తాన్ని భక్తి పారవశ్యంతో ముంచిన అయోధ్య ఆలయ ప్రాణప్రతిష్ట రోజున శ్రీసిటీలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడంపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.

శ్రీరాముడికి ప్రత్యేక పూజలు

సత్యవేడు: ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల నాయకులు, అధికారులు శ్రీసీతారాముల చిత్ర పటానికి పూజలు చేశారు. ఎంపీపీ వి.ప్రతిమ, జెడ్పీటీసీ పి.విజయలక్ష్మి, మండల కన్వీనర్ కే.సుశీల్ కుమార్ రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీరాము పటం ఊరేగింపు

రేణిగుంట: అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా సోమవారం రేణిగుంట పట్టణంలో భక్తులు శ్రీరాముని చిత్రపటాన్ని ఊరేగించారు. మార్వాడీలు కాషాయ జెండాలను చేతపట్టుకుని జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారు. తారకరామానగర్ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి మార్వాడీలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. రేణిగుంట పట్టణానికి చెందిన మార్వాడీలు ఓం ప్రకాష్, నేమిచంద్ గెహ్లోట్, చైన్ రాజ్, వికాస్, సీతారాం, రాజేష్, ముఖేష్ పాల్గొన్నారు. అదేవిధంగా గాజులమండ్యం హరేరామ భజన మందిరంలో పట్టాభిరాముని చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామిని ఊరేగించారు. శివాలయంలోని కల్యాణ మండపంలో ఎల్‌ఈడీ టీవీలను ఏర్పాటు చేసి అయోధ్య కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జువ్వల ధనుంజయరెడ్డి, సర్పంచ్ గంగారి రమేష్, జువ్వల దయాకర్‌రెడ్డి, ఇందుకుమార్‌రెడ్డి, జగదీష్ రెడ్డి, వేదకిషన్, దినకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగలో ప్రత్యేక పూజలు

బుచ్చినాయుడుకండ్రిగ: అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని మండలంలోని పల్లమాలలోని శ్రీ రామ కల్యాణ క్షేత్రం అభయాంజనేయ ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల కోలాటాలు, పండరీ భజనలు చేశారు. అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను భక్తులకు పంపిణీ చేశారు. అన్నదానం చేశారు.

ఏర్పేడులో..

ఏర్పేడు: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండలంలోని అంజిమేడు, పాపానాయుడుపేట, కోబాక, మల్రిమంద, కందాడు, మేర్లపాక, మన్నసముద్రం, బండారుపల్లి, ఇసుకతాగేలి తదితర గ్రామాల్లోని రామాలయాల్లో విశేష పూజలు చేశారు. అంజిమేడులో ఊంజల్ సేవ, ప్రాణప్రతిష్ఠ, కర్పూర హారతి, నగర సంకీర్తన చేపట్టారు. భజనలు, కోలాటాలు నిర్వహించారు. కళాకారులు సీతారామాంజనేయ వేషధారణలో ఆకట్టుకున్నారు. మధ్యాహ్నం 1500 మంది భక్తులకు అన్నదానం చేశారు. రాత్రి హరికథా కాలక్షేపం నిర్వహించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి చిన్నఅంజిమేడు, పెద్ద అంజిమేడు రామాలయాల్లో పూజలు చేశారు. సర్పంచ్ తాతేకాల్వ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాసులు, గౌరి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, కోఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, కన్నలి మోహన్ రెడ్డి, బిల్వనిలయంరెడ్డి, లోకనాథరెడ్డి, రాజారెడ్డి, శంకర్‌రెడ్డి, అర్జున్‌బాబు, భాస్కర్‌రెడ్డి, దామోధరంరెడ్డి పాల్గొన్నారు.

పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో..

నాగలాపురం: మండలంలోని సురుటుపల్లిలో వెలసిన పళ్లికొండేశ్వర స్వామి ఆలయంలో సోమవారం సీతాదేవి, రామ లక్ష్మణులకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఆలయ చైర్మన్ ఏపీఎం బాలాజీరెడ్డి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈవో కె.రామచంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతులూరి వీర బ్రహ్మం గారి ఆలయంలో సాయంత్రం శ్రీరాముడి చిత్రపటాన్ని ఉంచి విశేష పూజలు చేశారు. చిన్నారుల పండరి భజన ఆకట్టుకుంది. వినాయకుని ఆలయం వద్ద దాతలు అన్నదానం చేశారు. కీళపూడి వీరాంజనేయ స్వామి ఆలయం, సిద్ధిరాజుకండ్రిగలోని లక్ష్మీ గణపతి హనుమతీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: మండలంలోని హీరో పరిశ్రమ సమీపంలోని మాదనపాళెంకు చెందిన సీతారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు రమేష్ భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఉమాపతి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కుమార్ రెడ్డి, కన్నన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో..

నారాయణవనం: అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట నేపథ్యంలో మండలంలోని రామాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నగరు వీధిలోని రామాలయంలో లక్ష్మణ, సీతా సమేత రామచంద్ర మూర్తికి స్నపన తిరుమంజనం చేశారు. భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. పాలమంగళం ఉత్తరపుకండ్రిగలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక వీరరాఘవస్వామి ఆలయంలో ఉయ్యాల సేవ చేశారు.




మల్రిమందలో సీతారామ ఉత్సవ మూర్తులు, సత్యవేడు: హోమం చేస్తున్న అర్చకులు




సత్యవేడు: ఎంపీడీవో కార్యాలయంలో పూజలు, అంజిమేడులో పూజలు చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి




అన్నదానం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి, అంజిమేడులో పూజలు చేస్తున్న మహిళలు




రేణిగుంటలో శ్రీరాముని చిత్రపటం ఊరేగింపు, గాజులమండ్యంలో శ్రీరాముని చిత్రపటం ఊరేగింపు




శ్రీకాళహస్తి: మహిళల కోలాటాలు, అన్నదానం చేస్తున్న మధురెడ్డి, దామోదర్‌రెడ్డి





బుచ్చినాయుడుకండ్రిగ: పల్లమాలలో సీతారాములను దర్శించుకుంటున్న భక్తులు, మహిళల కోలాటం, బుచ్చినాయుడుకండ్రిగ: అన్నదానం చేస్తున్న దృశ్యం




నారాయణవనం: స్నపన తిరుమంజనం, పాలమంగళం నార్త్‌లో రాముల వారి గ్రామోత్సవం

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: రాష్ట్రంలో విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం అత్తూరు ఉన్నత పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలల్లో చదివే ధనికుల పిల్లలకు దీటుగా పేద పిల్లల చదువులు సాగాలని జగనన్న గొప్ప సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. అంతేగాక విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించేందుకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నారని వివరించారు. జగనన్న అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ ప్రసాద్, ఏఎస్ రెడ్డి, సెక్రటరీ వెన్నెల, హెచ్‌ఎం మనోహర్ పాల్గొన్నారు.

ఓం శక్తి భక్తులకు ఆర్థిక సాయం



మహిళలకు నగదు అందజేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: మండలంలోని చెన్నంపల్లికి చెందిన ఓం శక్తిమాల ధరించిన మహిళా భక్తుల ప్రయాణ ఖర్చులకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి సోమవారం రాత్రి రూ.10 వేల నగదు అందజేశారు. భక్తులు ఇరుముడి కట్టుకుని మేల్‌వరవత్తూరు బయలుదేరారు. అలాగే చెన్నంపల్లిలో రామాలయం, ఎస్సీ కాలనీలో మాతమ్మ ఆలయంలో పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ తిరుమల లక్ష్మి, మాజీ ఎంపీటీసీ మునిరత్నంరెడ్డి, నాయకులు అర్జున్‌రెడ్డి, విజయ్‌భాస్కర్ రెడ్డి, మణి మాధవయ్య, రాజశేఖర్, వీరయ్య, వినోద్, సురేష్, వరలక్ష్మి, రాజా తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ఇంటింటా వెలుగులు



మాట్లాడుతున్న ఎంపీపీ వి.ప్రతిమ

సత్యవేడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలతో రాష్ట్రంలోని ఇంటింటా వెలుగులు నింపారని ఎంపీపీ వి.ప్రతిమ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 30 సంక్షేమ పథకాల ద్వారా మండల ప్రజలకు నాలుగేళ్లలో రూ.280.70 కోట్ల నగదు అందజేసినట్టు తెలిపారు. వ్యవసాయ అధికారి మురళి మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా కింద రైతులకు రూ.27 కోట్లు అందజేశామని తెలిపారు. సర్పంచ్ రవిరెడ్డి మాట్లాడుతూ దాసుకుప్పం పీహెచ్‌సీలో వైద్యశాల అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణలో 3,918 మంది లబ్ధి పొందారని సీడీపీవో దేవకుమారి తెలిపారు. 1716 మందికి ఇంటి పట్టాలు అందించినట్లు ఆర్‌ఐ కిరణ్ తెలిపారు. జగనన్న కాలనీల్లో 1,716 మందికి ఇళ్లు మంజూరు చేశామని, 632 ఇళ్లు పూర్తి అయినట్టు ఏఈ సుబ్రమణ్యం తెలిపారు. జెడ్పీటీసీ పి.విజయలక్ష్మి, ఎంపీడీవో కే.చంద్రశేఖర్, కోఆప్షన్ సభ్యురాలు మస్తాని, ఏపీఎం స్వర్ణలత, డాక్టర్లు సురేష్, గుణశేఖర్, ఎంఈవో2 ఉషా, ఆర్‌అండ్‌బీ ఏఈ ఇజ్రాయేల్ పాల్గొన్నారు.


భక్తకన్నప్పకు ప్రత్యేక పూజలు



భక్త కన్నప్పకు అభిషేకం చేస్తున్న వేద పండితులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన భక్త కన్నప్పకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్త కన్నప్ప శివైక్యం చెందిన రోజు కావడంతో స్వామివారికి అభిషేకాలు చేశారు. భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో కేఎస్ రామారావు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చిలో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై ఈవో కేఎస్ రామారావు సోమవారం అధికారులతో సమీక్షించారు. చేపట్టాల్సిన పనులపై చర్చించారు. వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

వీధికి నామకరణం



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని మార్కెట్ కమిటీ ఎదురుగా ఉన్న వీధికి సోమవారం స్థానికులు గణపతి వీధిగా నామకరణం చేశారు. వీధి మొదట్లో బోర్డును ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలుచేశారు. వారు మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి చెందుతున్నా తమ వీధికి పేరు లేదన్నారు. ఈ క్రమంలో గణపతి వీధిగా నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ స్వామి, వెంకటరెడ్డి, నాగరత్నమ్మ, ప్రసూన దొరస్వామి, శ్రీదేవి, రఘునాథరెడ్డి, సెల్వరాజన్ పాల్గొన్నారు.

పకడ్బందీగా కులగణన



కంచనపుత్తూరులో సర్వే చేస్తున్న సిబ్బంది

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని గ్రామాల్లో కులగణన సర్వేను పకడ్బందీగా చేయాలని తహసీల్దారు భార్గవి తెలిపారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో గ్రామ సచివాలయాల సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, వీఆర్‌ఓలు కులగణనపై సర్వే చేస్తున్నారు. ఆమె మాట్లాడుతూ కులగణనను సర్వేను సచివాలయాల సిబ్బంది వలంటీర్లతో పక్కాగా సర్వే చేయాలన్నారు. కుటుంబ సభ్యులు చెప్పిన కులం మాత్రమే నమోదు చేయాలని, ఆధారాలు అడగకూడదని తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత ఈకేవైసీ, బయోమెట్రిక్, తప్పనిసరిగా చేయాలన్నారు. పదిరోజుల లోపు సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో త్రివిక్రమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ గోడ, ఫుట్‌పాత్ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న చైర్మన్, ఈవో

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయం మూడో గేటు వద్ద సోమవారం రూ.28 లక్షలతో ప్రహరీ గోడ, ఫుట్‌పాత్ నిర్మాణానికి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో కేఎస్ రామారావు భూమిపూజ చేశారు. అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ మూడో గేటు వద్ద ఆలయానికి సంబంధించిన స్థలంలో ఆక్రమణలు జరగకుండా ప్రహరీ గోడతోపాటు భక్తులకు సౌకర్యవంతంగా ఫుట్‌పాత్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్న షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల లోపు పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు నూకరత్నం, శ్రీనివాసులురెడ్డి, శివకిషోర్, సుదర్శన్‌రెడ్డి, కామేశ్వరరావు, కాంట్రాక్టర్ తేజు తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు ఎస్‌ఐకి సన్మానం



శ్రీకాళహస్తి: తొట్టంబేడు ఎస్‌ఐ రాఘవేంద్రను సోమవారం శ్రీకాళహస్తికి చెందిన గౌడ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. గత ఏడాది 29న కురిసిన భారీ వర్షాలకు తొట్టంబేడు మండలం కారకొల్లు వద్ద గుండ్లమండుగు వాగు దాటుతూ కొట్టుకుపోతున్న ఇద్దరిని ఎస్‌ఐ కాపాడారు. ఆయనకు ఇటీవల అనంతపురం రేంజ్ డీఐజీ ఏఎస్ అమ్మిరెడ్డి ప్రశంసా పత్రం అందజేశారు. ఉదయగిరి మోహన్‌గౌడ్, తిరకాల పురుషోత్తంగౌడ్, అత్తిరాల శ్రీరాములుగౌడ్, అలగాణి వేణుగౌడ్, మునిశేఖర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, దొరబాబుగౌడ, లీలామోహన్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఓనర్స్ నూతన కార్యవర్గం ఎంపిక



లారీ ఓనర్స్ నూతన కార్యవర్గం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి, తొట్టంబేడు లారీ ఓనర్స్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా సుబ్రమణ్యం, గౌరవ అధ్యక్షుడిగా గురవారెడ్డి, అధ్యక్షుడిగా జయశంకర్, ఉపాధ్యక్షుడిగా దేవిశ్రీ ప్రసాద్, కార్యదర్శిగా సాయిరెడ్డి, కోశాధికారిగా యుగంధర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.